# మొక్కల్లో విసర్జన

1. మొక్కల్లో శ్వాసక్రియలో విడుదలైన కార్బన్ డై ఆక్సైడ్ వేటి ద్వారా బయటకు వెళ్తుంది?

జ. పత్ర రంధ్రాల ద్వారా

2. మొక్కలు ఉత్పత్తి చేసే జీవ రసాయన పదార్థాలు?

జ. 1) ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు 2) ద్వితీయ జీవక్రియోత్పన్నాలు

3. ప్రాథమిక జీవక్రియోత్పన్నాలకు ఉదాహరణ?

జ. పిండిపదార్థాలు, కొవ్వులు, ప్రొటీనులు

4. ద్వితీయ జీవక్రియోత్పన్నాలకు ఉదాహరణ?

జ. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్

5. నత్రజని సంబంధిత ఉప ఉత్పన్నాలు ?

జ. ఆల్కలాయిడ్లు

6. ఔషధాల తయారీలో ఉపయోగించే జీవ క్రియోత్పన్నాలు?

జ. ఆల్కలాయిడ్‌లు

7. క్వినయిన్ ఆల్కలాయిడ్ లభించే మొక్క భాగం?

జ. బెరడు

8. నికోటిన్ ఆల్కలాయిడ్ లభించే మొక్క భాగం?

జ. ఆకు

9. నికోటిన్ ఆల్కలాయిడ్ లభించే మొక్క ?

జ. నికోటియాన టొబాకమ్(పొగాకు)

10. పపావరేసి సోమ్నిఫేరం కాయ నుంచి లభించే ఆల్కలాయిడ్ ?

జ. మార్ఫిన్

11. పపావరేసి సోమ్నిఫేరం మొక్క సాధారణ నామం?

జ. రక్కిసు లేదా నల్ల మందు మొక్క

12. సర్పగ్రంధి మొక్క శాస్త్రీయనామం?

జ. రావుల్ఫియా సర్పెంటానా

13. రిసర్పిన్ ఆల్కలాయిడ్ అభించే మొక్క భాగం?

జ. వేరు

14. రిసర్పిన్ ఆల్కలాయిడ్ లభించే మొక్క?

జ. సర్ప గ్రంధి

15. కాఫియా అరబికా మొక్క గింజల నుంచి లభించే ఆల్కలాయిడ్ ?

జ. కెఫేన్

16. నింబిన్ ఆల్కలాయిడ్ లభించే మొక్క భాగాలు?

జ. గింజలు, బెరడు, ఆకులు

17. అజాడిరక్ట ఇండికా(వేప) మొక్క నుంచి లభించే ఆల్కలాయిడ్ ?

జ. నింబిన్

18. కాఫీ మొక్క శాస్త్రీయ నామం?

జ. కాఫియా అరాబికా

19. టానిన్లు వేటి సమ్మేళనాలు?

జ. కర్బన సమ్మేళనాలు

SAKSHI

20. టానిన్లు ఏ రంగులో ఉంటాయి?

జ. గోధుమ రంగులో

21. టానిన్లు వేటి తయారీలో ఉపయోగిస్తారు?

జ. తోళ్లను శుద్ధి చేయడానికి, ఔషధాలు తయారీలో

22. టానిన్లకు ఉదాహరణ?

జ. తంగెడు(కాసియా అరిక్యులేటా) తుమ్మ(అకేశియా అరాబికా)

23. వివృత బీజ మొక్కల్లో, రెసిన్ నాళికల్లో ఉండే జీవ క్రియోత్పన్నం?

జ. రెసిన్‌లు

24. వార్నిస్‌ల తయారీలో ఉపయోగపడేవి?

జ. రెసిన్‌లు

25. రెసిన్‌లకు ఉదాహరణ?

జ. పైనస్

26. జిగురు పదార్థాలను స్రవించే మొక్కలు?

జ. వేప, తుమ్మ

27. ఔషధాల తయారీలో, ఆహార పదార్థాల్లో, పుస్తకాల బైండింగ్‌లో ఉపయోగపడేవి?

జ. జిగురు పదార్థాలు

28. నరికిన మొక్క భాగం గాయాన్ని మాన్పడంలో తోడ్పడేవి?

జ. జిగురు పదార్థం

29. రబ్బరు మొక్క శాస్త్రీయ నామం?

జ. హీవియా బ్రెజిలియన్సిస్

SAKSHI

**30. లేటెక్స్‌ను స్రవించే మొక్కలు?**

జ. యుపర్బియేసి, ఎపోసైనేసి, ఎస్క్లిపిడేసి, పపావరేసి కుటుంబాల మొక్కలు

**31. శరీరంలోకి ప్రవేశించి వేదనాత్మకతను(ఎలర్జీ) కలుగ జేసే కారకాలను ఏమంటారు?**

జ. వేదనాత్మక కారకాలు– Allergins

**32. చర్మ వేదనాత్మకాన్ని కలుగ జేసే కారకం?**

జ. అర్టికేరియా

**33. ఆకుల్లో సువాసన తైలాలు కలిగి ఉండే మొక్కలు?**

జ. నిమ్మగడ్డి, తులసి, యూకలిప్టస్

SAKSHI